కరోనా యుద్ధంలో ప్రజలకు సేవలు

- మున్సిపల్ కార్మికుల కడుపు నింపండి : సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్
- వర్క్స్ని లెక్కచేయకుండా కార్మికుల ఆందోళన

నవతెలంగాణ-కామారెడ్డి

ఒక పైపు కరోనాతో యుద్ధం చేస్తూ మరోపైపు ప్రజలకు సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ.24 వేలు చెల్లించి వారి కష్టసుఖాలు పంచుకొని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన దీక్ష శిబిరాన్ని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణి తదితరులతో కలిసి సందర్శించి వారు మాట్లాడారు. వర్క్స్ని సైతం లెక్కచేయకుండా దీక్ష కొనసాగిస్తున్న కార్మికులను కొనియాడారు. మున్సిపల్ కార్మికుల్లో అత్యధికంగా దళిత, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. వాటర్ వర్క్స్ సిబ్బందికి సీపీఎం గుర్తు రూ.5వేలు వర్తింపజేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో జరిగే పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కామారెడ్డి మున్సిపల్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడిపై సానిటరీ ఇన్‌స్పెక్టర్ పరేష్ దాడి చేయడం వల్ల ఆయన ఆగ్రహించారు. కార్మికులకు రక్షణ కరువైందని, 20 ఏండ్లుగా మున్సిపల్‌లో ఒకే విభాగంలో విధులు నిర్వహించడంపై స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టి సారించి అతని పాత్రపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు నాగన్న, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కే రాజన్న, ఎండీ మహబూబ్ అలీ, కార్మికులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో మరో నలుగురు మృతి

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కరోనా విలయ తాండవం చేస్తోంది. ఈ మహమ్మారి బారిన పడి ఐదురోజుల వ్యవధిలో ఒక్క నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోనే ఆరుగురు మృతిచెందారు. ఇందులో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోనే నలుగురు చనిపోయారు. కామారెడ్డిలో చనిపోయిన ఇద్దరిలో 30 సంవత్సరాల గర్భిణి ఉన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భవతుల ఆక్సిజన్ అందక నలుగురు చనిపోయారు. బుధవారం అదే ఆస్పత్రిలో మరో నలుగురు మృతిచెందారు. దీంతో జిల్లాలో కోవిడ్ మృతుల సంఖ్య 14కు చేరింది. రోజురోజుకు పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగడంతోపాటు మృతుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. అదే సమయంలో ప్రభుత్వాస్పత్రిలో ఆరిపత్య నైరం.. కరోనా రోగులపై ప్రభావం చూపుతోంది. కొంతమంది సీనియర్ వైద్యులు ఉద్దేశపూర్వకంగా సహాయ నిరాకరణ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రిలో పరిణామాలపై కలత చెంది ఇప్పటికే జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు రాజీనామా చేశారు. కరోనా రోగుల చికిత్సపై ఖానియర్ డాక్టర్ మీర నెట్టిసి చొదుం చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో మొత్తం 281 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ప్రతిరోజూ పదుల సంఖ్యలో పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. బుధవారం 13 మంది ఈ మహమ్మారి బారిన పడ్డారు. మరో 69 శాంపిల్స్‌ని పరీక్షకు పంపారు. కామారెడ్డిలోనూ పాజిటివ్ కేసుల సంఖ్య భారీగా పెరుగుతున్నది. లాక్‌డౌన్ సమయంలో సింగిల్ సంఖ్యకే పరిమితమైన కేసుల సంఖ్య.. ప్రస్తుతం 191కి చేరింది. బుధవారం ఇద్దరు చనిపోయారు. ఈ జిల్లాలో ఇప్పటి వరకు కరోనాతో నలుగురు మరణించారు.

'ఈ-ఆఫీస్‌తో బహుళప్రయోజనాలు'

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్థల్లో ఈ-ఆఫీస్ వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని టీఎస్‌జెన్‌కో ఎండీ (ఎస్ అండ్ ఈఆర్‌సీ) ఏ రమేష్ తెలిపారు. సాంకేతికతను సక్రమంగా వినియోగించుకుంటే వ్యాపార విస్తరణ సులభతరమవుతుందని చెప్పారు. ఇన్‌స్ట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ కెవిల్ రావు 119వ జయంతి సందర్భంగా 'టీఎస్‌జెన్‌కో'లో సిస్టం ఐ హర్యర్స్ ఆండ్ నాలెడ్జ్ ట్రాన్స్‌ఫార్మేషన్ పర్ హార్మ్యని అండ్ ఇంటిగ్రేషన్' అనే అంశంపై వెబినార్ ద్వారా స్వారకోపన్యాసం చేశారు. జెన్‌కో విస్తరణలో 'ఈ-ఎస్ఆర్' ద్వారా వ్యాపారవృద్ధి జరుగుతున్నదని వివరించారు. ఈ-ఆఫీస్ నిర్వహణ ద్వారా వ్యాపారంలో పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతుందనీ, డిజిటల్ ఫైల్స్ భద్రతం, పరిష్కరించడం సులభంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

జీతాలు పెంపునకు ఓకే

గాంధీ ఆస్పత్రి కార్మికులు సమ్మె విజయం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వచ్చే 2,3 నెలల్లో కొత్త టెండర్లద్వారా ప్రభుత్వం జీఓల ప్రకారం వేతనాల పెంపుదలకు కృషి చేస్తామని, కోవిడ్-19 విధులు నిర్వహిస్తున్న వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అందరికీ రోజుకు రూ.300 చొప్పున ఇన్సెంటివ్‌తోపాటు 15 రోజుల డ్యూటీ, 15 రోజుల క్వారంటైన్ అవకాశాన్ని కల్పిస్తామని డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ రమేశ్‌రెడ్డి, గాంధీ సూపరింటెండెంట్ రాజారాం, ఆర్ఎంఓ శ్వేతా హామీనిచ్చారు. హైదరాబాద్‌లో యూనియన్ నేతలతో ఐదారంట వారు చర్చలు జరిపారు. కార్మికుల పలు డిమాండ్లకు అంగీకారం తెలిపారు. వేతనాలు పెంచాలి, ఇన్సెంటివ్ ఇవ్వాలనీ, ఇతర సమస్యలు పరిష్కరించాలని గాంధీ 20 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న ఔటిసోర్స్, స్వీపింగ్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్, ఇతర నాలుగో తరగతి సిబ్బంది రెండు రోజులుగా చేస్తున్న ఆందోళన విరమించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. దీంతో డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ రమేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ రాజారాం, ఆర్ఎంఓ శ్వేతా, ఇతర అధికారులు, యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూపాల్, ఏఐటీయూసీ 3194 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌ఖర్‌రెడ్డి, టీఎంఎస్ నాయకులు, సీఐటీయూ హైదరాబాద్ నాయకులు కుమారస్వామితో పాటు గాంధీ ఆస్పత్రిలోని ప్రతి యూనియన్ నుంచి ముగ్గురు చొప్పున మొత్తం 13 మంది ప్రతినిధులతో సుమారు నాలుగు గంటల పాటు చర్చలు జరిపి రాతపూర్వకంగా ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందాన్ని ఆర్ఎంఓ శ్వేతా కార్మికులనుద్దేశించి వివరించారు. ఈ ఒప్పందంలోని ముఖ్యాంశాలను రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రుల్లో అమలు చేస్తామని అధికారులు హామీఇచ్చారు. హైదరాబాద్, ఎంజీఎం, ఇతర జిల్లాల్లోని కార్మికులందరికీ వేతనాలు పెంచడానికి, ఇన్సెంటివ్‌లు ఇవ్వడానికి కూడా అంగీకారమైంది. రాష్ట్రంలోని జనరల్ ఆస్పత్రులు, వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రుల్లోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికీ ప్రయోజనం కలుగనున్నది. ఆ తర్వాత సమ్మె విరమిస్తున్నట్లు కార్మికులు ప్రకటించారు. ఈ చర్చల్లో లక్ష్మీనరసింహ(సీఐటీయూ), శివ(ఏఐటీయూసీ), శ్రీశైలం(సెక్యూరిటీగార్డు యూనియన్), లక్ష్మి, అనురాధ(ఫార్మసిస్ట్ యూనియన్), శ్రీనివాస్, నాగేశ్వర్, రత్నం, చంద్రశేఖర్, రాజు(ఔట్‌సోర్సింగ్ విభాగం) తదితరులు కూడా పాల్గొన్నారు.

రాతపూర్వక ఒప్పందంలో ప్రభుత్వం అంగీకరించిన అంశాలు

1. రానున్న 2,3 నెలల్లో కొత్త టెండర్లలో ప్రభుత్వం జీఓల ప్రకారం వేతనాల పెంపుదలకు కృషి చేస్తుం.
2. కోవిడ్-19 విధులు నిర్వహిస్తున్న వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అందరికీ రోజుకు రూ.300 చొప్పున ఇన్సెంటివ్ ఇస్తారు.
3. కోవిడ్-19 విధులు నిర్వహించే ఆస్పత్రి సిబ్బందికి 15 రోజులు డ్యూటీ, 15 రోజులు క్వారంటైన్ సెలవులు ఇస్తారు. నెల మొత్తానికి వేతనం ఇస్తారు.
4. పీఎఫ్, ఈఎస్ఐ ఇతర సమస్యలు పరిష్కరించడానికి ఆర్ఎంఓ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి ప్రతినెలా దీనిని శుక్రవారం సమావేశం నిర్వహించి పరిష్కరిస్తారు.
5. కోవిడ్-19 పోకిన కార్మికులకు గాంధీ ఆస్పత్రిలో 'ప్రత్యేకంగా రూములు కేటాయించి ట్రీట్‌మెంట్ ఇస్తారు. ట్రీట్‌మెంట్ కాలానికి వేతనం, ఇన్సెంటీవ్ కూడా చెల్లిస్తారు.

ప్రతినెలా ఐదో తేదీ లోగా వేతనాలు ఇస్తారు.

24 గంటల్లో 1,597 కేసులు

- 11 మంది మృతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో 1,597 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 11 మంది మరణించినట్లు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలో 796 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రంగారెడ్డి జిల్లాలో 212, మేడ్చల్‌లో 115 కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులతో సహా మొత్తంగా కరోనా కేసుల సంఖ్య 39,342 కి చేరింది. గడచిన 24 గంటల్లో 13,642 శంపిళాను పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. దీనితో ఇప్పటి వరకు పరీక్షించిన శాంపిళ్ల సంఖ్య 2.08 లక్షలకు చేరింది. బుధవారం వివిధ ఆస్పత్రుల నుంచి 1,159 మంది డిశ్చార్జి అయ్యారు. 12,958 యాక్టివ్ కేసులు ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ బులిటిన్‌లో తెలిపారు.

యూరియా కోసం రైతుల ధర్నా

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వ యూరియా కోసం వేరుచూస్తున్నా ఇంకా అంద కేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు ధర్నా చేపట్టారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని సొసైటీ ఎదుట రోడ్డుపై బైఠాయించారు. దీనిపై ఎస్సై. ల లారీ లోడ్ వస్తుందని అధికారులు చెప్పడంతో యూరియా కోసం తాడ్వాయి సొసైటీ ఎదుట రైతులు బారులు తీరారు. ఈ సొసైటీ కార్యాలయానికి రావాల్సిన యూరియా లారీని ఎర్రవల్లి గ్రామానికి అధికారులు తరలించారు. దాంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుకు అడ్డంగా చెట్ల కొమ్మలు వేసి ధర్నా చేశారు. గంటల తరబడి ట్రాఫిక్ నిలబడి ఎదురుచూస్తుండే మాకు పంపిణీ చేయకుండా మరో గ్రామానికి ఎలా తరలిస్తారని రాయియారు. రాష్ట్ర ప్రభుత్వం సరిపడా యూరియా పంపిణీ చేయడం లేదని విమర్శించారు. రైతుల ఆందోళనతో రోడ్డుకిరువైపుల వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వచ్చి నచ్చచెప్పడంతో ప్రయత్నం చేశారు. లోనికు జప్తికి రప్పించి మాకు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో కూర్చున్నారు. దాంతో అధికారులు లారీ లోడును వెనక్కు రప్పించి రైతులకు అందజేయడంతో వారు శాంతించారు. తాడ్వాయి మండలానికి 3450 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు కేవలం 1520 మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు.

LOST OF SALE DEED

We would like to inform the general public that I have Lost my Original Sale Deed document Number is. 14673/2018 Date 30-07-2018 Registered at SRO Yadagirigutta. If found kindly contact V. Kalpana at 8006386354 within 10 Days from the Date of issue of this Publication.

MOSCHIP TECHNOLOGIES LIMITED
(formerly Moschip Semiconductor Technology Limited)
Plot No.83 & 84, 2nd Floor, Punnaiah Plaza, Road No. 2, Banjara Hills, Hyd-500 034, CIN: L31900TG1999PLC032194

ప్రకటన

ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడము ఏమనగా 30 జూన్, 2020 తో మూసివేసిన త్రైమాసిక కొరకు కంపెని యొక్క ఆడిట్ చేసిన ఫలితాలు (ట్రేడింగ్ ఆడిట్ కాని స్టాండర్డ్) 30 జులై 2020 నాడు ప్రకటించుటకు మరియు డైరెక్టర్ల బోర్డు సమావేశం కొరకు నోటీసును ఎక్స్చేంజీలకు పంపడమైనది. ఇది కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.moschip.com మరియు స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్ www.bseindia.com మరియు www.nseindia.com లలో కూడా అందుబాటులో ఉన్నది.

For MosChip Technologies Limited
హైదరాబాద్ సం/- సి.వి.జి.వంశీ కృష్ణ భార్గవ్
14 జులై, 2020 కంపెనీ సెక్రటరీ

17న రైల్వే స్టేషన్ల ముందు ధర్నాలు

రైల్వే ప్రయివేటీకరణను తిప్పికొట్టండి

- ప్రజలకు సీఐటీయూ అఖిల భారత అధ్యక్షుడు హేమలత పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైల్వే ప్రయివేటీకరణను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 17వ తేదీన రైల్వే స్టేషన్ల ముందు ధర్నాలు చేపట్టే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తిప్పికొట్టాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు కె. హేమలత ప్రజలకు పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆఫీస్ బేరర్ల సమావేశం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అధ్యక్షతన మంగళవారం జరిగింది. కార్మికమాల సమీక్ష, ప్రమోషన్ కార్యాచరణను ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబు ప్రవేశపెట్టగా నాయకులు ఆమోదించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం రైల్వే రంగంలోకి 100 శాతం ఎఫ్‌డీఐలను ఆహ్వానిస్తున్నదనీ, 109 రూట్లలో 150 ప్రయివేటు రైళ్లకు అనుమతిస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. రైల్వే రంగాన్ని కార్పొరేటీకరణ పేరుతో ముక్కలు చేసి ప్రయివేటు వాళ్లకు అప్పగించే కుట్ర నేడు జరుగుతున్నదన్నారు. కేంద్రం విధానాల వల్ల సామాన్యులకు రైళ్ల అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైళ్ల ద్వారా దేశంలో ప్రతి రోజూ 2.3 కోట్ల మంది ప్రయాణిస్తున్నారనీ, చిరువ్యాపారులకు, విద్యార్థులు, పేదలకు అందుబాటులో ఉండేది రైళ్లనీ వివరించారు. అటువంటి రైళ్లను సబ్సిడీ, పరిధి ప్రయివేటు సంస్థలకు అప్పజెప్పి కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. లాభాలు వచ్చే రూట్లలో ప్రయివేటు రైళ్లను అనుమతించడంతో పాటు ఆ రూట్లలో ప్రయివేటు రైళ్లకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రయాణీలకు ఇప్పటివరకు రైల్వే ఛార్జీలలో ఉన్న 47 శాతం సబ్సిడీ రద్దయ్యే ప్రమాదం ఉందన్నారు. రైల్వే ఛార్జీలు ఇష్టానుసారంగా ప్రయివేటు సంస్థలు పెంచుతాయని హెచ్చరించారు. అదే సమయంలో ప్రయివేటు రైళ్ల రాకపోకలకు ఇబ్బంది రాకుండా లోకల్, పాసింజర్ రైళ్లను పూర్తిగా రద్దు చేసే ప్రమాదం పొంచి ఉందని వివరించారు. సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీలు కూడా రద్దు అవుతాయన్నారు. ఎక్కే రైల్వే కోచ్ తయారీ యూనిట్లను కార్పొరేటీకరణ చేస్తున్నదనీ, అట్లకేకి పెరంబూర్ రైల్వే స్టేషన్‌తో సహా 400 రైల్వే స్టేషన్లను మోడ్రన్ మెయింటెనెన్స్ పేరుతో ప్రయివేటు పారికి అప్పజెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. రైల్వేలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న గూడ్స్ రైళ్లను ఉత్తర, తూర్పు కారిడార్లలో పబ్లిక్, ప్రయివేటు పార్ట్‌నర్‌షిప్ వద్దతిలో 2021లో ప్రారంభించనున్నారని తెలిపారు. ఇది గనుక ప్రయివేటు చేతుల్లోకి వెళ్తే సామాన్యులకు రైళ్ల అందుబాటులో ఉండబోవన్నారు. రైల్వే వ్యవస్థ ప్రజల సమ్మతితో నిర్మించబడ్డ జాతి సంపద అనీ, లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి వేల కిలోమీటర్ల ట్రాక్‌లు, మౌలిక సదుపాయాలను నిర్మించుకున్నామనీ, రైల్వే పరికరాల ఉత్పత్తి యూనిట్లు, ఇంజన్లు, బోగీలు, చక్రాల తయారీ స్వావలంబనతో నిలబడ్డామని తెలిపారు. ఇలాంటి రైల్వే ఆస్తులను ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టే దీవేసి సర్కారు యత్నాలను దేశ ప్రజలందరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైల్వేల రక్షణ కోసం 17వ తేదీ జరిగే ధర్నాల్లో ఉద్యోగ, కార్మిక సంఘాలు, విద్యార్థి, యువజన, రైతు, మహిళా, కార్మిక, ప్రజా సంఘాలన్నీ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రాజారావు, ఎస్.వీరయ్య, జి.వెంకట్‌భార్గవ్, పీఎన్‌కరావు, టి.వీరారెడ్డి, కణ్ణాల వెంకట్‌రెడ్డి, ఆర్.కేటంరాజు, ఎం.నర్సింహారావు, కార్పొరేషన్ల ప్రాంధ్రుగు శంకర్, జి.వెంకట్, ఎస్.ఆయ, యేమయ్య, ఎ.ముత్యంరావు, జి.యాదగాయుడ్, టి.ముత్తేశ్, జి.వంకటేశ్వర్, త్రివేణి, కేంద్రాలిరి వరగారయ రాములు తదితరులు పాల్గొన్నారు.

టాటా కన్సల్టింగ్ ఇంజినీరింగ్ లిమిటెడ్
(గతంలో టాటా కన్సల్టింగ్ ఇంజినీర్స్ లిమిటెడ్)
సంస్థకరణ చిరునామా: 11వ అంతస్తు, బ్లాక్ 2, సెజెనిటీ బిజినెస్ పార్క్, గచ్చిబౌలి, కేరు మార్గ్, ఫోయర్ పార్కెల్, ముంబయి-400013
సంప్రదింపు నం. (022) 61827414, (022) 61827375
రిజిస్టర్డ్ ఆఫీసు : 11వ అంతస్తు, బ్లాక్ 2, సెజెనిటీ బిజినెస్ పార్క్, గచ్చిబౌలి, కేరు మార్గ్, లాలిన్ పార్కెల్, ముంబయి-400013 CIN No. U67190MH2008PLC187552.

స్థానిక్రియలు (ప్రాతినిధ్యం)
(గుత్తేదారు ఇంజనీర్స్ ఎగ్జిక్యూటివ్ రూల్స్, 2002 (మరియు దాని సవరణలు) ప్రకారం)

ఎస్ఐ, ట్రాఫిక్ సంతకాలను టాటా కన్సల్టింగ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (ఇకపై టీసీఈ అనిపిస్తుంది) ఆర్ అండ్ బీ(ఎన్‌హెచ్) ఈ సెక్షన్ ఆఫీసర్ (ఇకపై ఆర్ అండ్ బీ(ఎన్‌హెచ్) అని పిలుస్తారు) మధ్య 2003 ప్రారంభమయిన ఒప్పందం ప్రకారం, ఆర్ అండ్ బీ(ఎన్‌హెచ్) ఈ సెక్షన్ అంటే ఎన్‌హెచ్-13 (ఇకపై ఎన్‌హెచ్ అని పిలుస్తారు) మధ్య ఉన్న ఎన్‌హెచ్-13(2) ప్రాంతంలో ఎన్‌హెచ్ అభివృద్ధి (మల్టీ-లేనింగ్) ప్రాజెక్ట్, 2002 యొక్క రూల్ 9వ ప్రకారం సెక్షన్ 13(2) ప్రకారం సంప్రదింపులు అవసరంలో ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ ప్రాంతంలో ఎన్‌హెచ్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పనులు జరుగుతున్న ప్రాంతంలో ట్రాఫిక్ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉండటానికి, ట్రాఫిక్ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి, ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు చేయడ